

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్:** వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కేఆర్ కే కాలనీ లో గల బస్తీ దవాఖాన, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖానలో సరిపడ మందుల స్టాక్ ఉందో.. లేదో అనే విషయంపై ఆరా తీశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై అధికారులను ప్రశ్నించారు. దవాఖాన నిర్వహణకు సంబంధించిన రిజిస్టర్లను, రోగుల నమోదు వివరాలను, ఔషధాల జాబితాను, స్టోర్ రూమ్, అటెండెన్స్ రిజిష్టర్, ప్రయోగశాల పరీక్షల తీరు, మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్యసేవల తీరును అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిశుభ్రత పాటిస్తూ శుభ్రంగా ఉనాడాలని సూచిం చారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే దిశగా కొన్ని సూచనలు చేశారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలులో పారదర్శకత పాటించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట డాక్టర్ డి శ్రీనివాస్, స్టాఫ్ నర్స్ సుమలత, ల్యాబ్ టెక్నీషియన్ వెంకన్న ఉన్నారు.

## అంత్యక్రియల్లో ఆత్రం సుగుణ



**ఉద్యమ కెరటం, జైనూర్:** జైనూర్ మండలం కాసిపటేల్ గూడా గ్రామ పటేల్ కొడప సోనేరావ్ సతీమణి శకుంతల సోమవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ వారి నివాసానికి చేరుకున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కూడ్మేత విశ్వనాథ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ముఖిద్‌తో కలిసి ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధిత సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. శకుంతల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆమె వెంట తాజా మాజీ సర్పంచ్ ఆత్రం జలీంషా, శ్యామ్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిల్లే లక్ష్మణ్, మెస్రం అంబాజీ రావ్, గేడం గోపించంద్, కనక సుదర్శన్, అజ్జు లాల, కృష్ణ, రాయిసెంటర్ సార్ మెడీలు జూగ్నాక దేవ్, మెస్రం బాధిరావ్, ఆత్రం ఆనంద్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## మెను ప్రకారం భోజనం అందించాలి



**ఉద్యమ కెరటం, నేరడిగొండ:** విద్యార్థులకు ప్రతిరోజు మెను ప్రకారం భోజనం అందించాలని డిప్యూటీ తహశీల్దార్‌మహేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలు, వంట గది, పిల్లలకు అందిస్తున్న భోజనం తీరుతో పాటు హాజరు పట్టికలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతిరోజు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం, వసతి కల్పించాలని సూచించారు. అదేవిధంగా వర్షాకాలం నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కన్నారు. ఆయన వెంట కేజీబీవీ ప్రత్యేక అధికారి రజిత, ఉపాధ్యాయులు, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ఉద్యమ కెరటం, గంభీరావుపేట:** గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆకునూరి రాజేందర్ ఆధ్వర్యంలో సోమవారం లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కూరాకుల స్వామి, కూరాకుల దేవరాజు, చాత్రబోయిన కావ్యలకు వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎడబోయిన రాజు, సీనియర్ నాయకులు గొర్రె కిషోర్, డి స్వామి, డి.రాజు, డి చంద్రం, గొర్రె సుదర్శన్ బండి రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు

- రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ రాష్ట్ర ఇంచార్జ్ సుభాష్ యాకరణ్



**ఉద్యమ కెరటం, నేరడిగొండ:** గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ రాష్ట్ర ఇంచార్జ్ సుభాష్ యాకరణ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జిల్లా అధ్యక్షులు, బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కావాలంటే గ్రామాల్లో రాజీవ్ పంచాయతీరాజ్ సంఘటన్ ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించడం ద్వారా పార్టీ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. ఇది ఒక్ గొప్ప అవకాశంగా భావించాలన్నారు. ఆసక్తి ఉన్నవారు మండల కన్వీనర్లుగా, గ్రామ కన్వీనర్లుగా పనిచేయాలని, రానున్న రోజుల్లో వారికి పార్టీలో, ప్రజల్లో మంచి పేరు వస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఎంసీ మాజీ చైర్ పర్సన్ ఆడే శీల రాజేశ్వర్, బోథ్, ఇచ్చోడ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బొడ్డు గంగారెడ్డి, సత్యవతి కోటేష్, బోథ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, నేరడిగొండ మండల అధ్యక్షులు ఆడే వసంత్ రావు, ఇచ్చోడ బ్లాక్ ఆత్మ చైర్మన్, భీంపూర్ మండల అధ్యక్షులు కామన్ అశోక్, తలమడుగు మాజీ ఎంపీపీ, మండల అధ్యక్షులు కళ్యాణం రాజేశ్వర్, బోథ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి రెడ్డి, బోథ్ నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ లక్ష్మణ్, బోథ్ నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ ముస్తఫా, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, ఇచ్చోడ మండల అధ్యక్షులు కళ్లెం నారాయణరెడ్డి, సిరికొండ మండల అధ్యక్షులు షేక్ ఇమామ్, తాంసి మండల అధ్యక్షులు కౌడాల నారాయణ, అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్ లు, మాజీ ఎంపిటీసీలు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు.

# చలో కలెక్టరేట్ బయల్దేరిన ఆదివాసీలు




**ఉద్యమ కెరటం, బెజ్జూర్:** మండలంలోని ఆదివాసీ నాయకులు సోమవారం చలో కలెక్టరేట్ కార్యక్రమానికి బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నం.49 జిల్లాకు శాపంగా మారిందని అన్నారు. అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని 339 గ్రామాలను ఈ జీవో పరిధిలోకి తీసుకొని కన్జర్వేషన్ రిజర్వ్‌గా ప్రకటించడం బాధాకరమని పేర్కొన్నారు. ఈ అంశంపై ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నిందలు వేసుకోవడం మాని ప్రజల సమస్యలను తెలుసుకొని ఆదివాసీల మనోభావాలకు అనుకూలంగా జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ జీవో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 5 ఆదివాసీలకు ఇచ్చిన హక్కులను కాలరాస్తుందని తెలిపారు. అలాగే పేసా వన్ ఆఫ్ సెవెన్టీ చట్టాలను ఉల్లంఘిస్తూ ఈ జీవను తీసుకువచ్చారని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. గిరిజన గ్రామాల్లోని ఆదివాసీలతో సమావేశాలు నిర్వహించి వారి తీర్మానాలు తీసుకోవాల్సి ఉండగా, ఏ గ్రామంలోనూ జీఓ 49పై తీర్మానించలేదన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా తీసుకువచ్చిన జీఓను వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. జీఓ రద్దు చేసేంతవరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు ఒకరిపై ఒకరు నిందలు వేసుకోవడం మాని జీఓను వెంటనే రద్దు చేసేవిధంగా చర్యలు చేపట్టాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం జీఓ తాత్కాలిక వాయిదా వేయడం జరిగిందని, దీన్ని పూర్తిగా రద్దు చేసేవరకు ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తొమ్మిది తెగల ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

## వసతి గృహం ప్రారంభం

**ఉద్యమ కెరటం, తాండూర్:** తాండూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్సీ బాలుర వసతి గృహాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ గౌడ్ అన్నారు. సోమవారం తాండూర్ లో నూతన ఎస్సీ బాలుర వసతి గృహం స్థానిక ఓల్డ్ విద్యా భారతి హై స్కూల్ లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు, వసతి గృహం సంక్షేమ అధికారి సిహెచ్ రజనీకాంత్, పలువురు ఏఎస్డబ్ల్యూఓలు, భవన యజమాని సురభి ఆగమరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## ఆగస్టు 5న జాబ్ మేళా

**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్:** తెలంగాణ ప్రభుత్వ టాస్క్ ఆర్గనైజేషన్ టాస్క్ స్టేట్ ఆర్గనైజేషన్ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో ఆగస్టు 5న ఎస్టీయూ భవన్‌లో ఉదయం 10.30 గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జాబ్ మేళా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళాలో దాదాపు 20 ఐటీ, నాన్ ఐటీ కంపెనీలు వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఎస్సెస్సీ నుంచి పీజీ అర్హత కలిగిన యువతకు టెక్నికల్, నాన్ టెక్నికల్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. అభ్యర్థుల భాగస్వామ్యాన్ని పెంచేందుకు సంబంధిత అధికారులు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్స్, ఇతర సంస్థల ప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని, డీపీఓ రమేష్, మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనతో ప్రగతి బాట

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి

**ఉద్యమ కెరటం, తాండూర్:** పదేళ్లు నిర్వీర్యమైన రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంజూరు చేశామని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం తాండూర్ మండలం కిష్టంపేట రైతు వేదికలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. తాండూర్ మండలంలోని 472 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను స్థానిక తహశీల్దార్, నాయకులతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు లబ్ధి పొందాలన్నా రేషన్ కార్డు ప్రామాణికమని పేర్కొన్నారు. గత పదేళ్లలో నూతన రేషన్ కార్డులు మంజూరు చేయకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులకు గురిచేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డు ఇవ్వడమే కాకుండా సన్న బియ్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమం దిశగా పాలన సాగిస్తున్నామని అన్నారు. అనంతరం బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ మాట్లాడుతూ రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, అర్హులైన లబ్ధిదారులు మీసేవ కేంద్రాల్లో రేషన్ కార్డు కోసం దరఖాస్తులు చేసుకుంటే రెవెన్యూ సిబ్బంది విచారణ చేపటిట రేషన్ కార్డులను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులకు రేషన్ కార్డు ఆరోగ్యశ్రీ సేవలో సైతం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ తహశీల్దార్ యు జ్యోత్స్న, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యస్ మహేందర్ రావు, మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తాండూర్ మండల అధ్యక్షులు ఎండి ఈసా, నాయకులు గట్టు మురళీధర్ రావు, మాజీ జెడ్పీటీసీ ఎస్ బానయ్య, మాజీ ఎంపీటీసీ సిరంగి శంకర్, తాండూర్ డిప్యూటీ తహశీల్దార్ జె కల్పన, ఆర్ఐలు ఎజాజుద్దీన్, పద్మజ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



